## హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని


# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కాగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

# వాళ్ళిద్దరూ...

సామర్ల లక్ష్మీరాజ్



పెద్దలకు మాత్రమే

"ఏయ్! నిన్నే?! ఇటు తిరుగు!" చెవి ప్రక్కగా ఓ మెత్తని గుసగుస.

ఆమె నడుం చుట్టూ చేయి పెనవేస్తూ...

కొంచెంగా పైకి ఒరిగిపోతూ..

"టాట్! నన్ను ముట్టొద్దు మూడ్ లేదీవాళ" చేయి తీసి విసిరికొడుతూ కటువుగా అందామె.

"ఓస్! అంతేగా! నే తెప్పిస్తాగా... ఆ మూడ్..." ఆమె మెడపై నాలుకతో రాస్తూ...

"ఛట్! ఈ వెధవ్వేషాలు నా దగ్గర కాదు! నోరు మూసుకు పడుకోండి కామ్‌గా..." అతడ్ని దూరంగా నెట్టేస్తూ మళ్ళీ అటు తిరిగిపోయి మూడంకె వేసేసింది.

"హా! ఇదేం బాలేదు!... ఇలా వస్తులు పడుకోబెట్టేదానివి అన్ని మల్లెలెందుకు తురుముకున్నావ్... హాట్ తేరేకే..." ఉక్రోషంగా ఉడుక్కుంటూ కాలిని మంచం కేసి గట్టిగా తన్నేస్తూ...

ఆ విసురుకి మంచం కోడు తగిలి "హమ్మో!" ఓ గావుకేక పెట్టేసి "ఎందుకొచ్చిన గొడవ!" సణుక్కుంటూ అటుతిరిగి పోయాడు.

ఎటొచ్చి నిద్రరానిది ఆమెకే

కళ్ళపై చేతులాన్చుకుని అస్థిమితంగా అటూ — ఇటూ కదులుతూ—

కళ్లు మూస్తున్నా... తెరుస్తున్నా...

వాళ్ళిద్దరే!

సెవెంటీ ఎంఎం బ్లోఅప్‌లా...

"సుజా!" గాఢిగా అరుస్తూ సుడిగాలిలా రివ్వున దూసుకొస్తూ పెనవేసుకుపోయింది దీప్తి.

"ఏవిటే?! ఉత్తరం పత్తరం లేకుండా హఠాత్తుగా ఊడిపడ్డావ్?" ఆశ్చర్య పోయింది ఆమె దీప్తిని చూస్తూ...

"బస్! ఏవీ అడక్కు... నిన్ను చూడాలనిపించింది! వచ్చేశాను" కుర్చీలో చతికిలబడి కాళ్ళాడిస్తూ...

"బైదవే... మీరేనా మా సుజా హాండ్సమ్ హజ్‌బెండ్. వ్వాటే గుడ్ ఛాయిస్?!" ప్రశంసగా అతన్నే చూస్తూ కళ్ళు టపటపలాడిం చేసింది.

"ఎస్! ఐయామ్ సాజన్? మీరు..." ఆమె జవాబు కోసం ఆగిపోయాడు అతను.

"దీప్తిని! మీ శ్రీమతి దోస్తుని... మీ పెళ్ళికి రాలేకపోయాను" కొంచెం ఆగి "అవునూ మీరో నాల్రోజులు లీవ్ పడేసి నాకు సిటీ చూపిస్తే ఎలా ఉంటుంది" క్వొశ్చన్ మార్క్ ఫేస్ పెట్టేసి ఏ మాత్రం కొత్త లేకుండా అడిగేసింది.

"విత్‌ప్లెజర్!" భుజాలు ష్రగ్‌వేసి తల ఆడించాడు.

అదిగో అలా మొదలయిన పరిచయం...

దీప్తి... ఓ ప్రభంజనంలా చుట్టేస్తూ...

బడబడా మాట్లాడేస్తూ...

అక్కడ సామాను ఇక్కడ... ఇక్కడివి — అక్కడ సర్దేసి...

కిలకిలా నవ్వేస్తూ...

వచ్చీరాని పాటల్ని కూని రాగాలు పలికిస్తో

ఓ నడిచొచ్చే నవచైతన్యంలా

సందడి — సందడిగా

దీప్తిని చూసి తెగ ముచ్చటపడి పోయాడు సాజన్. ఆమెకే ఎర్ర ఎర్రగా కన్నెర్రగా...

* * *

సిటీ అంతా చుట్టేస్తూ...

ఎక్కడ చూసినా వాళ్ళిద్దరే...

చూసే వాళ్ళకే అనుమాన మొచ్చేలా... సొంత పెళ్ళాంలా దీప్తి...

సాజన్ చెవిలో కువకువలాడేస్తూ...

చనువుగా అతని చేయిపట్టి లాగుతూ...

భుజాలు భుజాలు రాసేసుకుంటో...

కట్టుతెగిన వాగులా ఉరకలేస్తూ...

పౌర్ణమి కెరటాల్లా ఎగసి ఎగసి పడుతో...

తుళ్ళింతలు — కేరింతలు — కవ్వింతలు

వాళ్లని అలా చూస్తోంటే ఆమెకు కారం రాసుకున్నట్టుంది ఫౌంటెన్‌లా లోనుండి ఈర్ష్య ఎగదన్నుకొచ్చేస్తో నల్లమబ్బులా కమ్మేసింది ఆమెని.

నిజం చెప్పొద్దూ...

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

“ఛీ!ఛీ వెధవ బతుకు! కుక్కలా కాపలా కాస్తో”

“ఏవిటే? రాకరాక నేనొస్తే? నువ్వేంటే అంత డల్‌గా? ఎనీ ప్రాబ్లమ్” అమాయకంగా కళ్ళలోకి సూటిగా చూస్తో అడిగింది దీప్తి.

‘నీతోనే నా ప్రాబ్లమంతా’ అనుకుని “ఉహూ! ఏం లేదు జస్ట్ కొంచెం నలతగా...” రాని నవ్వుని పెదాలపై పెయింటేస్తూ...

“పోనీ! నువ్వింట్లో రెస్టు తీసుకో సుజా! మేమిద్దరం షాపింగ్ చేసేసొస్తాం” కన్సర్న్‌గా అతడు

“అరే! ఫరవాలేదు! బానే వున్నాగా! నేనూ వస్తా మీతో షాపింగ్‌కి” కంగారుగా అనేసింది ఆమె.

ఎక్కడ కట్లపాముల్లా జారిపోతారో వాళ్ళు అనుకుంటూ.

తిరిగి వచ్చేస్తాంటే చూసింది



వాళ్ళిద్దరిని అక్కడే చితకబాదేసి ఆ గోల్కొండలోనే గోరీలు కట్టేద్దామన్నంత ఆవేశం, ఉద్రేకం ఆమెలో. ఇదిక్కడే ఇంకొన్నాళ్ళుంటే...

హమ్మో! కొంపకు నిప్పెట్టేయదూ...!

అయినా దీన్నని ఏం లాభం!... మన బంగారం మంచిదైతే...!

భర్త వంక చూస్తూ కసిగా పళ్ళు నూరింది ఆమె.

“అర్రె రరే... ఏవిటే ఆలోచిస్తూ నడుస్తున్నావ్? నాకూ చెప్పవూ?” వెనక్కి తిరిగి ఓరగా ఆమెనే చూస్తూ అమాయకంగా అడిగింది దీప్తి.

“అబ్బే! ఏం లేదు మీరు పదండి! వస్తున్నా!”

* * *

ఓ రాత్రివేళ మెళకువచ్చి చూస్తే...

పక్కన ఖాళీ పక్క వెక్కిరిస్తో.

గుండ గుభిల్లుమంది ఆమెకు.

కొంపదీసి వాళ్ళిద్దరూ...

మెల్లగా అడుగులో అడుగేస్తో చప్పుడు కాకుండా ప్రక్కగదిలో తొంగిచూస్తే...

ఆదమరచి నిద్రోతున్న దీప్తి!

బాత్రూమ్‌లో సన్నసన్నగా నీళ్ళు పడుతున్న శబ్దం!

హమ్మయ్య! గట్టిగా నిట్టూర్చింది.

తలుపు తీస్తోన్న చప్పుడు - భర్త అడుగుల శబ్దం...

గోడక్కొట్టిన బంతిలా పరుగొచ్చి పక్కమీద పడిపోయింది.

ఇహ నిద్రపడితే ఒట్టు!

తెలీని భయం... అనుమానం... ఆమెలో

భర్త చేతిలో బరువుగా ఓ పేకెట్!

"ఏవిటండీ అది?" కుతూహలంగా—

"సస్పెన్స్" తమాషాగా దాటవేసాడు నవ్వేస్తో...

"మీ సస్పెన్స్ ముండామొయ్య! అదెళ్ళాకా చెప్తా మీ సంగతి" కసిగా తిట్టుకుంది.

* * *

"ఇదిగోనోయ్! దీప్తి! మా గుర్తుగా ఓ చిరుకానుక" నిన్నటి ప్యాకెట్ అందిస్తో... అతను.

"రియల్లీ! ఐ మిస్ ఏ లవ్లీ (బదర్!" బరువెక్కుతోన్న దీప్తి కంఠం.

ఆమెనే చూస్తో...

దగ్గరకొచ్చి ఒంగి చెవిలో మెల్లగా

"ఏయ్! పిచ్చిమొద్దూ! నీ మొగుణ్ణే ఎగరేసుకుపోతాను అనుకున్నావ్ కదూ! అంతా నాటకం! జస్ట్ నిన్ను ఉడికించటానికే... ఆ క్లోజ్‌నెస్, ఆ చనువు మీ ఆయన్తో... పార్ట్ ఆఫ్ ద గేమ్" ఓ క్షణం మౌనం మళ్ళీ "వెఱ్ఱిపిల్లా అంతలా భయపడిపోయావ్ వ్ఫ్! పాపం! నాల్రోజులూ కష్టపడి నైట్‌వాచ్‌మ్యాన్‌లా కాపలా కాస్తో... ఆ మాత్రం నమ్మకం లేదు? ఏదే ఆనాటి మన స్నేహ సుధ..." గొంతులో తొంగి చూస్తోన్న దుఃఖపు జీర.





ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు

ఎవరో కచ్చిగా పేడముద్ద మొహం మీద కొట్టినట్టు ఉలిక్కిపడింది ఆమె.

పెనుగాలికి అల్లల్లాడే చిరుమొక్కలా విలవిల్లాడిపోయింది మనసు.

ఎదురుగా దీప్తి...

మంచుపువ్వులా స్వచ్ఛంగా...

తడిసిన గులాబీరేకుల్లా ఆ రెప్పలు తడితడిగా...

"దీప్తీ" అన్నాననుకుంది.

అప్పటికే ఎయిర్‌బ్యాగ్ ఊపుకుంటూ, వచ్చీరాని పాటను హమ్ చేస్తో వెళ్ళిపోయింది కొండగాలిలా!

"వెళ్ళకే! ఆగిపో!" గట్టిగా అరుద్దామనుకుంది ఆమె. కాని సాధ్యం కాక... కిందపడి భోరున ఏడవాల నుంది ఆమెకు. దీప్తి... వచ్చిరాని పాటలా మనసుని తాకి తాకక... ఉండి ఏడిపించింది — నటనతో

వెళ్ళిపోతూ — పోతూ — ఏడిపిస్తోంది మంచితనంతో!

— వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ *